క్లుప్తంగా

పోరాట యోధుడు కుమురం భీం



భీంకు నివాళులర్పిస్తున్న బండ ప్రకాశ్

కెరమెరి(ఆసిఫాబాద్): ఆదివాసీల ముద్దుబిడ్డ కుమురం భీం పోరాట యోధుడని రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి మండలంలోని జోడేఘాట్‌ను సందర్శించారు. భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మ్యూజియంలోని పురాతన వస్తువులు, ఆచార వ్యవహారాల గురించి అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల అభివృద్ధికి, ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేద్దామన్నారు. అక్టోబర్ 7న నిర్వహించే భీం వర్ధంతికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆదివాసీ దేవత విగ్రహాలను పరిశీలించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులతో ఎమ్మెల్యే కోవ లక్ష్మి

వాంకిడి: మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై 30 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కవిత, పీఏసీఎస్ చైర్మన్ పెంటు, గుర్నులె నారాయణ, అజేయ్‌కుమార్, తుకారాం, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

పెంచికల్‌పేట్: భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా పెంచికల్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం బీజేపీ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు హరీశ్, నగేశ్, ప్రభాకర్, పాలె సంతోష్, మధుకర్, బాపూజీ, కాంతారావు, ఇస్తారి, సంజీవ్, రాజు, రమేశ్, రాజన్న పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ల శ్రమదానం



మరమ్మతు చేస్తున్న ఆటోడ్రైవర్లు

బెజ్జూర్: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మండలంలోని సోమిని వెళ్లే రహదారి బురదమయంగా మారింది. ఆటో డ్రైవర్లు శ్రమదానంతో బుధవారం రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. గిరిజన గ్రామాలకు వెళ్లే రహదారి అంతా గుంతలు, బురదమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలుమార్లు అధికారులు, నాయకులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఎదురుచూడకుండా ఈ రోడ్డు గుండా ప్రతినిత్యం వెళ్లే ఆటో డ్రైవర్లు మొరం వేసి మరమ్మత్తులు చేపట్టారు.

ఫొటో ట్రేడ్‌ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

రెబ్బెన: తెలంగాణ ఫొటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 21 వరకు హైదరాబాద్‌లో నిర్వహించే ఫొటో ట్రేడ్‌ఎక్స్‌పోకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ సమీర్, ఉపాధ్యక్షుడు వావిలాల రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఫొటో, వీడియోగ్రాఫర్లను ఆదుకునేందుకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అంబిల్లపు అశోక్, కుందారపు వివేక్, షేక్ హమీద్, భగవాన్, రవి, సాయికుమార్, నరసింహ, కలీం, సాయి, నగేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

రైతులకు అన్నదానం

సిర్పూర్(టి): మండలంలోని రైతులు బుధవారం యూరియా కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయానికి వచ్చి పడిగాపులు కాస్తున్న రైతులకు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

రెబ్బెన/కౌటాల/దహెగాం/లింగాపూర్/సిర్పూర్(టి)/ఆసిఫాబాద్అర్బన్: ఆయా మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీవో, ఐకేపీ, పోలీస్‌స్టేషన్ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు, అధికారులు జాతీయ గీతం ఆలపించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



రెబ్బెన: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



సిర్పూర్(టి): జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రహీముద్దీన్



ఆసిఫాబాద్అర్బన్: జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్



దహెగాం: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో



లింగాపూర్‌లో..



కౌటాల: తహసీల్దార్ కార్యాలయంలో..

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నిక



నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

ఆసిఫాబాద్అర్బన్: ఆసిఫాబాద్ యూనిట్ విశ్రాంత ఉద్యోగుల సంఘాన్ని బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా సదానందం, సహాయ ఎన్నికల అధికారిగా లింగయ్య, కరుణాగౌడ్ వ్యవహరించారు. యూనిట్ అధ్యక్షుడిగా సిరాజ్‌అల్ హక్, కార్యదర్శిగా వైద్య వెంకన్న, కోశాధికారిగా తుకారాం, అసోసియేట్ అధ్యక్షుడిగా క్రిష్ణాజీ, ఉపాధ్యక్షుడిగా సూర్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా వరలక్ష్మి, ప్రచార కార్యదర్శిగా రామారావ్, సంయుక్త కార్యదర్శిగా రామన్న, కార్యనిర్వాహక కార్యదర్శిగా జస్వినలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ప్రతిజ్ఞ చేస్తున్న జీఎం విజయ భాస్కర్‌రెడ్డి

రెబ్బెన: ఇంటితోపాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని బెల్లంపల్లి ఏరియా జీఎం విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. గోలేటిలోని జీఎం కార్యాలయ ఆవరణలో బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతేడాది స్వచ్ఛతలో బెల్లంపల్లి ఏరియా ద్వితీయ బహుమతి సాధించిందని, ఈ ఏడాది మొదటిస్థానం వచ్చేలా ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. కార్యాలయాల్లోని రికార్డులు, సామగ్రి క్రమపద్ధతిలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. పని ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కిరణ్, అధికారుల సంఘం అధ్యక్షుడు నరేందర్, ఎస్వోటూ జీఎం రాజమల్లు, ఏరియా ఇంజినీర్ కృష్ణమూర్తి, ఎన్విరాన్‌మెంట్ అధికారి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు బానిస కావద్దు



మాట్లాడుతున్న సీఐ సంజయ్

రెబ్బెన: యువత మత్తుకు బానిస కావద్దని సీఐ సంజయ్ అన్నారు. బుధవారం కమ్యూనిటీ ప్రోగాంలో భాగంగా మండలంలోని నంబాలలో సీసీ కెమెరాలు, డ్రగ్స్, సైబర్‌క్రైం, షీటీం, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. రోజు రోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు పంపించే మెసేజ్‌లు, లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపడం నేరమన్నారు. కార్యక్రమంలో రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న ఉపాధ్యాయులు

కెరమెరి: 317 జీవో బాధితులకు డిప్యూటేషన్ అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 190 పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో సీఎం రేవత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటాలకు ఉపాధ్యాయ సంఘం నాయకులు క్షీరాభిషేకం చేశారు. జీవోను తక్షణమే అమలు చేసి, అర్హులైన వారికి న్యాయం చేయాలని కోరారు. నాయకులు అజయ్‌కుమార్, క్రాంతికుమార్, సురేశ్, శ్రీధర్, వినీత్, అరుణ్, నందిని, హరీశ్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

కౌటాల: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఐకేపీ ఏపీఎం వినేశ్‌రావ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణం కోసం మొక్కలను పెంచాలన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు కుసుమ, కవిత, సిబ్బంది శ్యాంరావ్, విలాస్, శంకర్, సంధ్యారాణి, రాజమణి, కుసుమ, గీత, తిరుపతమ్మ, ఉమేశ్ పాల్గొన్నారు.

హమాలీలకు అలవెన్స్‌లు ఇవ్వాలి

ఆసిఫాబాద్అర్బన్: సివిల్ సప్లయీస్ హమాలీలకు పెంచిన అలవెన్స్‌లు చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో సివిల్ సప్‌లై డిస్ట్రిక్ మేనేజర్ కార్యాలయంలో కోఆర్డినేటర్ తిరుపతికి వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్ మాట్లాడుతూ.. హమాలీ, స్వీపర్లందరికీ స్వీట్‌బాక్స్ కింద రూ. 900 చెల్లించాలని, రెండు జతల యూనిఫాంల, బోనస్ ఇవ్వాలన్నారు. కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు సుధాకర్, దత్తు, శంకర్, ఓమాజి, మోహన్, కుర్సింగ జుగాదిరావ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు



రక్తదానం చేస్తున్న నాయకులు

ఆసిఫాబాద్అర్బన్/కెరమెరి/కాగజ్‌నగర్ టౌన్: భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. బీజేపి పార్టీ కార్యాలయంలో భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి, జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపట్టారు. కొత్తపల్లి వెంకటలక్ష్మీచంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో కిమ్స్ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కెరమెరి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు ఒకరికొకరు తినిపించుకున్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



బ్యాగులు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ చైర్మన్

కెరమెరి: హైదరాబాద్‌లోని యాద శంకర మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ సంగిశెట్టి బాబు, ట్రస్టు ప్రతినిధి శ్రీకాంత్ మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు సేవ చేయడం ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఆడే ప్రకాశ్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు చంద్రశేఖర్, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

పరామర్శ

పెంచికల్‌పేట్: మండలంలోని ఎల్లూర్ గ్రామానికి చెందిన డోకె లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబసభ్యులను ఎమ్మెల్యే హరీశ్‌బాబు బుధవారం పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ రాజన్న, నాయకులు దామోదర్, మధుకర్, శంకర్, వెంకన్న, అనంతరావు, ప్రభాకర్, ఇస్తారి, రాజన్న, వెంకన్న, మహేశ్, ప్రసాద్, కాంతారావు, రాజు, హరీశ్, సంతోష్ పాల్గొన్నారు.

'విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు'



అవగాహన కల్పిస్తున్న అధికారులు

లింగాపూర్: అడవి జంతువులను వేటాడేందుకు విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. మండలంలోని ఏల్లాపటార్, నాయక్‌పోడ్‌గూడ, పిక్లాతండా గ్రామాల్లో బుధవారం జన్నారం డివిజన్ డాగ్‌స్క్వాడ్ బృందం పర్యటించారు. జోడేఘాట్ రేంజ్ అధికారి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు మొక్కలు పెంచాలన్నారు. విద్యుత్ తీగలు అమర్చినా హంటర్ డాగ్ పసిగడుతుందన్నారు. డాగ్‌స్క్వాడ్ అధికారి అనిల్, సిబ్బంది అనుష, మహేశ్, భగవంత్‌రావు, హరిత పాల్గొన్నారు.

'వందేభారత్'కు స్వాగత ఏర్పాట్లు



రైల్వే స్టేషన్‌లో చేసిన ఏర్పాట్లు

కాగజ్‌నగర్‌టౌన్/కాగజ్‌నగర్‌రూరల్: కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలుకు హాల్టింగ్ ఇవ్వడంతో గురువారం నుంచి జిల్లా ప్రజలకు సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే హరీశ్‌బాబు, రైల్వే అధికారులు లాంఛనంగా ప్రారంభించనుండగా, స్టేషన్‌లో స్వాగత ఏర్పాట్లు చేశారు. రైల్వే ప్లాట్‌ఫాంపై ఉన్న నీటి కుళాయిలను రిపేర్ చేయించి నీటిని సరఫరా చేస్తున్నారు. చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేశారు. అలాగే జీఆర్పీ నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని కూడా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు టెంట్లతోపాటు గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేశారు.

బీఆర్‌ఎస్ కార్యాలయంలో సమైక్యత దినోత్సవం



జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్అర్బన్: జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జాతీయ సమైక్యత దినోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాధనలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రగతి కోసం ప్రతిఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు మర్సుకోల సరస్వతి, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలువేరు వెంకన్న, నాయకులు శ్రీనివాస్, శంకర్, పొన్నాల నారాయణ, అశోక్, రవి, వామన్, సాంగ్డె జీవన్, ప్రేమ్‌కుమార్, అహ్మద్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా, తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు జాతీయ జెండా ఎగరవేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరపకుండా, ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించి చరిత్రను వక్రీకరించడం అన్యాయమన్నారు. అందుకే జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ప్రజాపాలన వేడుకకు దూరంగా ఉన్నామని తెలిపారు. తెలంగాణ విముక్తి కోసం స్వాతంత్ర్య సమరయోధులు పోరాటాలు చేశారని, వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, నాయకులు అశోక్, మనోహర్‌గౌడ్, శ్రీనివాస్, విశ్వేశ్వర్‌రావు, తిరుపతి, ప్రవీణ్, శ్రీదేవి, చిప్పకుర్తి శ్రీనివాస్, తిరుపతి, రమేశ్, సంతోష్, రాములు పాల్గొన్నారు.

క్యాలెండర్ ప్రకారం పరీక్షలు నిర్వహించాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్‌రూరల్: అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం ఫార్మెటివ్ సమ్మెటీవ్ పరీక్షలు నిర్వహించాలని అదనపు కలెక్టర్, డీఈవో దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బుధవారం ఎంఈవోలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ కనీస అభ్యసన సామర్థ్యాల సాధనే లక్ష్యంగా పని చేయాలన్నారు. అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం పరీక్షలు నిర్వహించి సీసీఈ నివేదికలు అందించాలన్నారు. ప్రతీ పాఠశాలకు మీడియం ప్రకారం ప్రశ్నపత్రాలు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డీసీఈబీ కార్యదర్శి హనుమంతు, సహాయ కార్యదర్శి వినోద్, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు శ్రీనివాస్, మధుకర్, ఎంఈవోలు ప్రకాశ్, సుభాశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన బోధన అందించాలి



విద్యార్థుల ప్రగతి పరిశీలిస్తున్న శ్రీనివాసచారి

పెంచికల్‌పేట్: విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని పాఠశాల విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి అన్నారు. మండలంలోని చేడ్వాయి ఉన్నత పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏఐ బోధన తీరును పరిశీలించారు. అంతకు ముందు పాఠశాలలో రికార్డులు తనిఖీ చేశారు. ఆయన వెంట జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, హెచ్‌ఎం రాకేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎంఈవోలు పాఠశాలలను సందర్శించాలి

కాగజ్‌నగర్‌టౌన్: జిల్లాలోని ఎంఈవోలు ప్రతీరోజు ఉదయం 9 గంటల నుంచి 10 గంటల మధ్య కనీసం ఒక పాఠశాలనైనా సందర్శించాలని పాఠశాల విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్, జిల్లా ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌చారి అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను బుధవారం సందర్శించారు. అనంతరం ఎమ్మార్సీ భవనంలో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి, విలీన విద్య కమ్యూనిటీ మొబలైజింగ్ అధికారి కటుకం మధుకర్, క్వాలిటీ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, అబిద్ అలీ, ఎంఈవో వాసాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విశ్వకర్మ జయంతి



ఆసిఫాబాద్: పూజలు చేస్తున్న భక్తులు



ఆసిఫాబాద్అర్బన్: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఆసిఫాబాద్/దహెగాం/ఆసిఫాబాద్అర్బన్/బెజ్జూర్/కాగజ్‌నగర్ టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో, కాగజ్‌నగర్ పట్టణంలోని బాలాజీనగర్‌లోని శ్రీవేంకటేశ్వర ఆలయంలో, బెజ్జూర్ మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మంగారి ఆలయంలో బుధవారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సంఘం నాయకులు పాల్గొన్నారు.

కుక్కల బెడద అరికట్టాలి

ఆసిఫాబాద్: జిల్లాలో కుక్కల బెడదను అరికట్టాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. ఇటీవల పలువురు కుక్క కాటుకు గురయ్యారని, తగు చర్యలు తీసుకోవాలని కోరారు.